అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

మామిళ్లగూడెం, డిసెంబర్ 20 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్సు హాల్‌లో జిల్లాస్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు సకాలంలో రుణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని వార్షిక రుణ ప్రణాళికలతో సెప్టెంబర్ 2024 వరకు 2722.66 కోట్ల స్వల్పకాలిక పంట రుణాలు అందించడం జరిగిందన్నారు. జిల్లాలో 764 మహిళా సంఘాలకు 11074 .30 కోట్ల బ్యాంకు లింక్ రుణాలు అందించామన్నారు. ఈ రుణాలకు రెన్యూవల్ ఫీజు లేకుండా చూడాలన్నారు. పీఎంఈజీపీ, పీఎం ఎఫ్ఎంఈ రుణాల లబ్ధిదారులకు సకాలంలో అందించాలన్నారు. సమావేశంలో ఎల్‌డీఎం శ్రీనివాసరెడ్డి,

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ఆర్‌బీఐ ఎల్డీవో సాయితేజరెడ్డి, నాబార్డ్ డీపీఎం సుజిత్‌కుమార్, యూబీఐ డీజీఎం హనుమంతరెడ్డి, ఎస్‌బీఐ సీఎం వెంకటేశ్వరరావు, ఏపీజీవీబీ సీఎం శ్రీహరి, డీసీసీబీ సీఈవో ఎన్‌వీ ఆదిత్య, గిరిజన సంక్షేమాధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్‌బాబు, అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

సాల్వ పంటకు నీళ్లు ఇమ్మంటే.. దాల్వ పంటకు ఇస్తున్నారు..

సకాలంలో ఇవ్వక కొంతమేర ఎండిన పంటలు
తీరిగ్గా మరమ్మతులు.. రెండో పంటకు నీళ్లు..

స్విచ్ ఆన్ చేసి నీళ్లు వదులుతున్న కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ, తాళ్లపెంటలో బావి నుంచి పారుతున్న నీరు

పెనుబల్లి, డిసెంబర్ 20: సాల్వ పంటకు నీళ్లివ్వాలని రైతులు నెత్తీనోరూ బాదుకున్నా కదలని అధికారులు.. నింపాదిగా దాల్వ పంటకు నీళ్లు ఇస్తూ తమ అంతులేని నిర్లక్ష్యాన్ని అక్షరాలా చాటుకున్నారు. దీంతో సకాలంలో నీళ్లు అందని కారణంగా మోటార్లు పెట్టుకోలేని రైతుల పంటల కొంతమేర ఎండిపోయాయి. జరగాల్సిన నష్టం జరిగాక తీరిగ్గా వచ్చి పనులు చక్కబెట్టడంతో అన్నదాతలు అసహనం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. పెనుబల్లి, కల్లూరు మండలాల్లో ఐదు ఎత్తిపోతల పథకాల కింద 1,560 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. అయితే ఆ లిఫ్టులకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్లోని రాగి వైర్ల ఆగస్టు నెలలో చోరీకి గురయ్యాయి. ఆ తరువాత ఆ ఎత్తిపోతల పథకాల కింద సాగవుతున్న పంటలకు సాగునీళ్లు ఎంతో అవసరమయ్యాయి. పంటలు పొట్ట దశకు వచ్చినా అధికారులుగానీ, పాలకులుగానీ స్పందించలేదు. ట్రాన్స్‌ఫార్మాలకు మరమ్మతులు చేయించలేదు. పంటలు ఎండిపోతున్నాయంటూ అన్నదాతలు నెత్తీనోరూ బాదుకున్నా పట్టించుకున్న పాపానపోలేదు. ఇదే అంశంపై అప్పట్లోనే 'కాలువ నిండా నీళ్లు.. పంట భూములు బీళ్లు..' శీర్షికన 'నమస్తే తెలంగాణ' ఓ కథనాన్ని కూడా ప్రచురించింది. రైతుల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. అందుకు స్పందించి న ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు ఆ తరువాత పెనుబల్లి మం డలంలోని తాళ్లపెంట, పెనుబల్లి ఎత్తిపోతల పథకాలు, కల్లూరు మండలంలోని బత్తులపల్లి, కప్పలబంధం ఎర్రబోయినపల్లి ఎత్తిపోతల పథకాల వివరాలను సేకరించారు. ఈ విషయాన్ని గమనించిన స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు అప్పుడు కదిలారు. ట్రాన్స్‌ఫార్మాల్లో కాపర్ వైర్లు అల్లించి మరమ్మతులు చేపట్టి టెస్టింగ్ పెట్టించారు. ఇటీవల వర్షాలు తగ్గడంతో ట్రాన్స్‌ఫార్మాలను ఎత్తపోతల పథకాల వద్దకు తీసుకెళ్లే అవకాశం కలిగింది. దీంతో ఇటీవల వర్షాలు తగ్గి ట్రాన్స్‌ఫార్మాలను అక్కడికి తీసుకెళ్లేందుకు వీలు కలిగింది. దీంతో వాటిని అక్కడికి చేర్చి ఇటీవలే ట్రయల్ రన్ చేశారు. అదికూడా సక్సెస్ కావడంతో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు.

మిర్చి సీజన్‌కు సన్నద్ధం కావాలి

మార్కెటింగ్‌శాఖ జేడీ శ్రీనివాస్

ఖమ్మం వ్యవసాయం,డిసెంబర్ 20 : కొద్దిరోజుల్లో వానకాలం మిర్చిపంట మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని, మార్కెట్ వర్గాలు మొత్తం సన్నద్ధం కావాలని మార్కెటింగ్‌శాఖ వరంగల్ రీజియన్ జాయింట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నగర వ్యవసాయ మార్కెట్‌లో ట్రాలీ అసోసియేషన్ బాధ్యులు, మార్కెట్ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌కు కొత్త పంట రావడం ప్రారంభమైందన్నారు. వచ్చేనెల నుంచి అంచెలంచెలుగా పంట తాకిడి పెరిగే అవకాశం ఉందన్నారు. యార్డుకు ఎంత పెద్ద మొత్తంలో రైతులు పంట తీసుకొచ్చినా ఏరోజుకారోజు క్రయవిక్రయాలు పూర్తి చేసుకొని తొలకాలు ముగిసే విధంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. యార్డులో తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. కార్మికులు, వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలను మార్కెట్ కమిటీ కల్పిస్తుందన్నారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి అలీం, మార్కెట్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, గ్రేడ్-టూ అధికారి సృజన్ బాబు, ట్రాలీ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నున్నా మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘం నాయకులతో మాట్లాడుతున్న శ్రీనివాస్

విద్యాప్రవేశ్ మాడ్యుల్ పోస్టు టెస్ట్

ఎన్‌సీఈఆర్‌టీ పరీక్షను పరిశీలిస్తున్న ప్రొఫెసర్, ఏఎంవో రవికుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20: విద్యాప్రవేశ్ మాడ్యూల్ (1వ తరగతి విద్యార్థులకు) పోస్టు టెస్ట్‌ను శుక్రవారం ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాల, మల్లెమడుగు ఎంపీపీఎస్‌లో ఎన్‌సీఈఆర్ టీ, న్యూఢిల్లీ బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండు పాఠశాలల్లో ప్రతి పాఠశాల నుంచి 8మంది చొప్పున 1వ తరగతి విద్యార్థులను గుర్తించి కిట్స్‌ని ఉపయోగించి పరీక్ష రాయించారు. ప్రతి పాఠశాల నుంచి ఒకటో తరగతి బోధిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులను కూడా పాఠశాల విద్యాప్రవేశ్ మాడ్యూల్ వినియోగంపై, బోధనలో ఎదురవుతున్న సమస్యలపై ఇంటర్వ్యూ నిర్వహించి వారి స్పందనలను నమోదు చేశారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా ఉపాధ్యాయులు జీవన్, రవి వ్యవహరించారు. ఎన్‌ఈఆర్‌టీ ఢిల్లీ ప్రతినిధిగా ప్రొఫెసర్ టీ.కొండలు, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్, ఎంఈవో శైలజాలక్ష్మి పర్యవేక్షించారు.

'విలువలతో కూడిన విద్యనందిస్తున్నాం'

మాట్లాడుతున్న ప్రముఖులు

వైరా టౌన్, డిసెంబర్ 20: తమ పాఠశాలలోని విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందిస్తున్నట్లు వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ పీ.భూమేశ్‌రావు తెలిపారు. ఇందుకోసం తల్లిదండ్రులు కూడా తమవంతు బాధ్యతగా విద్యార్థులకు విలువల గురించి తెలియజేయాలని సూచించారు. 'పిల్లలకు విలువలు అందించడంలో తల్లిదండ్రుత పాత్ర' (ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్) అనే అంశంపై సదరు పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్, సైకాలజిస్ట్, బిహేవియరల్ స్కిల్స్ కోచ్, కెరీర్ కౌన్సిలర్ సుధీర్ సండ్రా హాజరయ్యారు. వెయ్యి మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిధులను పారదర్శకంగా వినియోగించాలి

అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

మామిళ్లగూడెం/ ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20: గ్రంథాలయ సంస్థ వద్ద అందుబాటులో ఉన్న నిధులను పారదర్శకంగా వినియోగించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గ్రంథాలయ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 17 గ్రామ పంచాయతీల్లోని పబ్లిక్ రీడింగ్ రూములకు 14 లక్షల 9వేల 275 రూపాయలు చెల్లించాల్సి ఉండగా గతంలో బడ్జెట్ లాప్స్ కావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 2024-2025కు గాను పబ్లిక్ రీడింగ్ రూమ్స్ పద్దుపై అందుబాటులో ఉన్న పది లక్షల రూపాయలను చెల్లించాలని సూచించారు. పబ్లిక్ రీడింగ్ రూమ్స్ కు చెల్లించాల్సిన మిగిలిన 4 లక్షల 9వేల 275 రూపాయలను గ్రంథాలయ సంస్థ రీడింగ్ రూమ్స్ నిర్వహణ పద్దు కు కేటాయించాల్సిందినిగా కోరుతూ సంచాలకులు పౌర గ్రంథాలయ శాఖకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న గ్రంథాలయాల మరమ్మత్తు కోసం 83లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి 50 లక్షలు ఖర్చు చేయుటకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన 33 లక్షల ఖర్చు చేసేందుకు తదుపరి సర్వసభ్య సమావేశంలో చర్చించాలని నిర్ణయం తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, గ్రంథాలయ సెస్‌ను ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డీఈవో సోమశేఖరశర్మ, వయోజన విద్య డీడీ జయశంకర్, గ్రంథాలయ కార్యదర్శి వి.అర్జున్, గ్రంథాలయ సిబ్బంది భాస్కర్, అఖిల్ పాల్గొన్నారు.

కారేపల్లి, డిసెంబర్ 20: ప్రతీ మహిళ ఆర్థిక స్వేచ్ఛను కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ సూచించారు. శుక్రవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో జరిగిన మండల మహిళా సమాఖ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ కల్పిస్తున్న స్వయం ఉపాధి మార్గాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు స్వయం ఉపాధిలో ప్రోత్సాహం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందులో భాగంగా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను బ్యాంక్‌ల ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్, రవి, వెంకటేశ్వర్లు, అనిల్, పుష్ప, సోందు, గౌసియా, విజయలక్ష్మి, వెంకన్న, సుహాసిని, లక్ష్మి పాల్గొన్నారు.

కబడ్డీ జూనియర్ జట్టు ఎంపిక

ఖమ్మం సిటీ, డిసెంబర్ 20 : జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జూనియర్ కబడ్డీ బాల, బాలికల జట్లను ఎంపిక చేశారు. పోటీలకు 205 మంది బాలురు, 52 మంది బాలికలు హాజరవగా, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్లకు తీసుకున్నారు. ఎంపికైన బాలికల జట్టు రేపటి నుంచి హైదరాబాద్‌లోని హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో జరుగనున్న 50వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటారు. అదేవిధంగా బాలుర జట్టు ఈ నెల 27వ తేదీ నుంచి జనగామలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు హాజరవుతారు. ఎంపికలను పీడీలు ఎం నాగప్రసాద్, సీహెచ్ సుధాకర్, వీ సత్యనారాయణ, కే లాలయ్య, శేఖర్, శోభన్, నరేష్, శివకృష్ణ ప్రయవేక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తుంబూరు దయాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కటికల క్రిష్టఫర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు.

బాలికల జట్టు : టీ కావేరి, ఎస్‌కే అమీనాబేగం, వై నికిత, బీ హాని, నాగమణి, స్పందన, డీ హారిక, జీ కావ్యశ్రీ, బిందు, విద్యాశ్రీచందన, ఈ నవిత, జీ శ్రీతేజ, బీ భావన, టీ మేఘన, బీ ప్రిన్సి, బీ కృష్ణవేణి,

బాలుర జట్టు : ఎస్ జగదీష్, బీ కౌశిక్, ఎస్ అజయ్, వీ రోహిత్‌కుమార్, బీ హితేష్, జీ నాగరాజు, జీ రాజేష్, కే వికాస్, జీ రాకేష్, బీ శ్రీనివాస్, జీ గోపి, బీ నవీన్‌కుమార్, కే శివకృష్ణ, బీ సుధీర్‌కుమార్, వీ శివ, టీ విష్ణు

ఖోఖో పోటీలకు 331మంది హాజరు

ఖమ్మం సిటీ, డిసెంబర్ 20 : ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు కొనసాగుతున్నాయి. శుక్రవారం హ్యాండ్‌బాల్, ఖోఖో, సైక్లింగ్, పవర్‌లిఫ్టింగ్ పోటీలు జరుగగా మొత్తం 448మంది క్రీడాకారులు హాజరయ్యారు. కేవలం ఖోఖో పోటీల్లో 331మంది పాల్గొనడం గమనార్హం. విజేతలకు జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్‌రెడ్డి సారధ్యంలో బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ నరసింహామూర్తి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ యండీ షఫీ, ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రెటరీ ఆదర్శ్‌కుమార్, కోచ్‌లు ఎండీ గౌస్, ఎండీ అక్బర్‌అలీ, నగేష్, మోస అన్ని మండలాల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా మందమర్రిలో పోలీసులు అదుపులో ఉన్న ఆటో డ్రైవర్లు

ఆటోడ్రైవర్ల అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం

- రాష్ట్రవ్యాప్తంగా ఆటోడ్రైవర్ల ముందస్తు అరెస్టులు
- హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లో అడ్డగింతలు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆటోడ్రైవర్ల హెచ్చరికలు

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ఉపాధి కోల్పోయామని, హామీ మేరకు ఆర్థిక సాయం చేయాలనే డిమాండ్‌తో ఆటోడ్రైవర్ల అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ఆటోడ్రైవర్లు హైదరాబాద్‌కు తరలివచ్చారు. హిమాయత్‌నగర్ ఏఐటీయూసీ కార్యాలయం నుంచి అసెంబ్లీ వరకు ర్యాలీగా బయల్దేరేందుకు సిద్ధమైన ఆటోడ్రైవర్లను కాస్త ముందుకు వచ్చిన తర్వాత పెట్రోల్‌బంక్ కూడలిలోనే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్లు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం ఆటోడ్రైవర్లను నిర్బంధించి నగరంలోని వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. ఆటో జేఏసీ నాయకులను ముందుస్తుగానే అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ల జేఏసీ నాయకులు మారయ్య, వెంకటేశ్, సత్తిరెడ్డి మాట్లాడుతూ.. ఉచిత బస్సు స్కీమ్ తీసుకొచ్చి ఆటోడ్రైవర్లకు ఉపాధి లేకుండా చేశారని, ఆటోడ్రైవర్లను ఆదుకుంటామన్న ప్రభుత్వం దారుణంగా మోసగించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. చర్చలకు పిలుస్తామని మాటిచ్చిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ తమ ఉద్యమం ఆగదని.. ప్రభుత్వం హామీలన్ని నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.

ఆటోడ్రైవర్లకు ఇంత విషం ఇవ్వండి

ఆటో డ్రైవర్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్

కోల్‌సిటీ, డిసెంబర్ 20 : కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసినందుకు తమ చేతులతో తమ చెంపలను కొట్టుకుంటున్నామని ఆటోడ్రైవర్ల యూనియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన గోదావరిఖనిలో విలేకరులతో మాట్లాడారు. ఆటో డ్రైవర్ల ఉసురు పోసుకోవడం కంటే ఈ ప్రభుత్వ పెద్దలే తమకు ఇంత విషం ఇవ్వాలని చెప్పారు. వెంటనే ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఆటో డ్రైవర్‌కు నెలకు రూ.12 వేలు ఇవ్వాలని కోరారు.

ఆటో కార్మికుల అరెస్ట్

నమస్తే నెట్‌వర్క్ డిసెంబర్ 20: సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబీకి బయలుదేరి ఆటో యజమానులు, డ్రైవర్లను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా హైదరాబాద్‌కు వెళ్తున్న ఆటో కార్మికులను ముందస్తుగా అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు.

కేటీఆర్‌ను కలిసిన ఆటోవాలాలు

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 20 : హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆటోవాలాలు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుతో కలిసి తమ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడుతున్నందుకు ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే 100 మందికిపైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇకపై ఎవరూ అలాంటి పనులు చేయొద్దని భరోసానిచ్చారు. మీ సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ రిక్రూట్‌మెంట్ & ప్రమోషన్ డిపార్ట్‌మెంట్
కార్పొరేట్ సెంటర్, ముంబయి
ఫోన్: 022-22820427

ఆన్ లైన్ దరఖాస్తు కోసం QR కోడ్ స్కాన్ చేయండి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI)లో క్లరికల్ కేడర్‌లో జూనియర్ అసోసియేట్స్ (కస్టమర్ సపోర్ట్ సేల్స్) రిక్రూట్‌మెంట్

భారతీయ స్టేట్ బ్యాంకు రెగ్యులర్ బేసిస్‌లో జూనియర్ అసోసియేట్స్ (కస్టమర్ సపోర్ట్ సేల్స్) నియామకం కోసం అర్హులైన భారతీయ పౌరులనుండి దరఖాస్తులు కోరుచున్నది

ఖాళీల సంఖ్య :
సాధారణ : 13735 + బాక్ లాగ్ : 456

అర్హత ప్రమాణాలు (వయస్సు, అర్హత మొదలైనవి) అవసరమైన ఫీజులు మరియు ఇతర వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తు మరియు ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు లింక్‌తో పాటు, బ్యాంక్ వెబ్‌సైట్ https://bank.sbi/web/careers/current-openings ప్రకటన నం. CRPD/CR/2024-25/24 లో లభిస్తుంది. అభ్యర్థులు దరఖాస్తు చేసే ముందు మరియు ఫీజు చెల్లించే ముందు పూర్తి ప్రకటనని చూసి, తమ అర్హతలను నిర్ధారించుకోమని సలహా.

• ఆన్ లైన్ లో దరఖాస్తు చేయుటకు మరియు ఫీజు చెల్లింపు తేదీ : 17.12.2024 నుండి 07.01.2025 వరకు.

ఏవైనా సందేహాలు ఉన్నా, దయచేసి మాకు – "CONTACT US" —> "Post Your Query" లింకు ద్వారా వ్రాసి పంపండి. ఈ లింకు మీకు బ్యాంకు వెబ్ సైట్ https://bank.sbi/web/careers/current-openings లో లభించును.

స్థలం: ముంబై
తేదీ: 17.12.2024
మహానిర్వాహణాధికారి (ఆర్‌పీ & పీఎం)